# మిషన్ భగీరథ నీరు మధ్యలోనే మాయం



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 10 జూన్, 2026 | పేజీలు :08


## ఏడు సబ్ స్టేషన్లతో 60వేల వినియోగదారులకు లబ్ధి



### అంగరంగ వైభవంగా భట్టి పర్యటన

**ప్రజాపక్షం/జనగామ:**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్టేషన్ ఘనపూర్ పర్యటన అంగరంగ వైభవంగా జరిగింది. మూడు సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, నాలుగు సబ్ స్టేషన్ల ప్రారంభ కార్యక్రమంలో శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిందికి ఆమడ దూరంలో పల్లగుట్ట గ్రామంలో మంగళవారం జరిగింది. అనుకున్న సమయానికే భట్టి విక్రమార్క వచ్చి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం వలన 60వేల 838 మంది వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది. దేవాదుల ప్రాజెక్టు కింద స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో 7 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. నీటి సౌలభ్యం అధికంగా ఉండడంతో సాగు విస్తీర్ణం సైతం పెరిగింది. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఒక్క స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం లోనే లక్ష ఎకరాల్లో వరి సాగు చేశారు. నీటి లభ్యత ఉండగా విద్యుత్ సమస్య కూడా రావొద్దన్న ఆలోచనలో కడియం శ్రీహరి పట్టుబట్టి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేత నిధులు మంజూరు చేయించారు. ఆ పనులు ప్రారంభం జరిగింఇ. పీసర సబ్ స్టేషన్‌కు 43.92 కోట్లు,. కొండాపూర్ సబ్ స్టేషన్‌కు 2.50 కోట్లు, సాగరం సబ్ స్టేషన్‌కు 2.25 కోట్లు, పల్లగుట్ట సబ్ స్టేషన్‌కు 3.25 కోట్లు, లింగపల్లి సబ్ స్టేషన్‌కు 2.81 కోట్లు, నష్కల్ సబ్ స్లేషన్‌కు 3.60 కోట్లు,కుర్చపల్లి సబ్ స్టేషన్‌కు 2.25 కోట్లు మంజూరు చేశారు. మొత్తం 60.62 కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో స్టేషన్‌ఘనపూర్‌లో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో స్టేషన్ ఘనపూర్‌కు విద్యుత్ కష్టాలు తీరాయనే చెప్పాలి. మంగళవారం పట్లగుట్టలో జరిగిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా జరగగా ఈ సందర్భంగా జరిగిన సభకు కడియం శ్రీహరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపి కడియం కావ్య, తెలంగాణ అయిల్ పెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, తెలంగాణ హజ్ కమిటి ఛైర్మన్ కుసుపాషా, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినిఇ రాజేందర్‌రెడ్డి, , పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, సిఎండి టిజిఎన్‌పిడిసిఎల్ కర్నాటి వరుణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పల్లగుట్ట గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింహారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇవిఎం గోదాముల తనిఖీ




**ప్రజాపక్షం/ వరంగల్/భూపాలపల్లి :** త్రైమాసిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఇవిఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సిసిటివి పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను పరిశీలించారు. గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ఎన్నికల విభాగ డిటి రంజిత్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా కేంద్రం లోని ఈవివిఎం, వివి ఫ్యాట్ గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, వీవీపాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌లను తనిఖీ చేసి, ఎన్నికల సంగం సూచించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షికత కోసం ఈవివిఎంల, వివి ఫ్యాట్ ల భద్రత అత్యంత కీలకమని ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయనున్నామని తెలిపారు. గోదాంలో ఉన్న అన్ని యంత్రాలు సక్రమంగా భద్రపరచబడి ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తాళం వేసి సీల్ వేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు
## ప్రభుత్వ పాఠశాలలే కీలకం



వివరాలు మెయిన్‌లో...

## గ్రామీణ యువతకు స్ఫూర్తిగా చిన్నబోయినపల్లి గ్రంథాలయం



వివరాలు మెయిన్‌లో...

## ఎస్‌సిసెల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/నల్లబెల్లి:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల ఎస్‌సి సెల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ తెలిపారు . మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల ఎస్‌సి సెల్ కమిటీ అధ్యక్షుడిగా కేంద్రానికి చెందిన పరికి పవన్‌ను ప్రకటించగా ఉపాధ్యక్షుడిగా గంధం కుమార్ ,నత్తి చిరంజీవి ,కానుగంటి రాజు ,ప్రధాన కార్యదర్శిగా కలకోటి స్వామి ,కార్యదర్శులుగా ఎర్ర శివ ,ములుగు సుభాష్ ,కోశాధికారి దండెం రవిందర్ ,జిల్లా కమిటి సభ్యులుగా బోట్ల నరేష్ ,బాడి కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు మండల పార్టీ అధ్యక్షులు మాలోతు చరణ్‌సింగ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు ,అఖిల్ ,పురుషోత్తం సురేష్ , చోటు పాల్గొన్నారు .

## విద్యతోనే మాదిగ సమాజ సాధికారత



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నందమూరి నగర్ కాలనీలో మాదిగ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో విద్య ప్రాముఖ్యతపై ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షుడు ఈదునూరి వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్‌రావు మాదిగ పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన సామాజిక ఉద్యమ చరిత్రను గుర్తు చేస్తూ జూలై 7న జరగనున్న ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామాజిక చైతన్యం, విద్యాభివృద్ధిపై చర్చించారు. విద్యే సామాజిక పురోగతికి బలమైన ఆయుధమని నాయకులు పేర్కొన్నారు.

## జ్వరంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని లావుడ్యా వాగ్యా నాయక్ తండాకు చెందిన దేవనాయక్ తండా గ్రామ వాసి బోడ కిషన్ జ్వరంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భూక్యా బాజు మిట్టు మానవతా దృక్పథంతో స్పందించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ భీమనాయక్, పార్టీ సీనియర్ నాయకులు విజన్ రాములు, పాల్గొన్నారు.

# బడి బాటా...? లేక వ్యాపార బాటా...?

**ప్రజాపక్షం/నెక్కొండ:**విద్యను వ్యాపారంగా మార్చిన కొన్ని ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాల తీరు ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థుల ప్రవేశాల కోసం ఉపాధ్యాయులను గ్రామాల వెంట తిప్పుతూ, పాఠశాల బ్రోచర్లు చేతబట్టి ఇంటింటికి పంపిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు జ్ఞానాన్ని పంచే గురువు సమాజంలో గౌరవానికి ప్రతీక, కానీ నేడు కొన్ని ప్రయివేట్ పాఠశాలల యజమాన్యాలు అదే ఉపాధ్యాయులను సేల్స్‌మెన్లుగా మార్చి ఎండల్లో గ్రామాల చుట్టు తిప్పుతూ ప్రవేశాల వేట సాగించడం విద్యా వ్యవస్థకే అవమానకరంగా మారింది. విద్యార్థులను ఆకర్షించేందుకు పోటీ పడడం ఒక ఎత్తయితే, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టడం మరో ఎత్తు. ఇంత బహిరంగంగా జరుగుతున్న విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి( డిఈఓ), జిల్లా యంత్రాంగం చూస్తూ ఊరుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యా ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఈ వ్యవహారంపై ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను మార్కెటింగ్ ప్రతినిధులుగా మార్చే ధోరణిపై ప్రభుత్వం, విద్యాశాఖ వెంటనే స్పందించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే విద్యాలయాలు అనే పేరుతో జరుగుతున్న ఈ ప్రవేశాల వ్యాపారం మరింత విచ్చలవిడిగా మారి, విద్య విలువను దిగజార్చే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. గురువును గౌరవించే సమాజం కావాలా..? లేక గురువును అమ్మకాల ప్రతినిధిగా మార్చే వ్యవస్థ కావాలా...? అనే ప్రశ్నకు ఇప్పుడు ప్రభుత్వం, విద్యాశాఖ సమాధానం చెప్పాలిన సమయం ఆసన్నమైంది.

## ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధులను కేంద్రమే భరించాలి

### పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు ఇచ్చే వేతనం పెంచాలి



**ప్రజాపక్షం/వరంగల్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కూలీలకు ఉండే హక్కులను హరించివేశారని అఖిల భారత రైతు కూలి సంఘం(ఎఐకెఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కరువు నివారణ చర్యలు చేపట్టాలని దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు చేసిన ఆందోళన ఫలితంగా 2005 సంవత్సరంలో నాటి యుపిఎ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను తీసుకువచ్చిందన్నారు. మోదీ ప్రభుత్వం సవరణల పేరుతో ఈ చట్టాన్ని రద్దుచేసి విబిజిరాంజీ అనే నూతన చట్టమును గత సంవత్సరం డిసెంబర్ నెలలో పార్లమెంటులో ఆమోదించి అమలుకు పూనుకుంటున్నది. గత చట్టంలో ఉపాధి హామీ పనులకు నిధులను మొత్తం కేంద్రమే భరించేదని ఈ చట్ట ప్రకారం కేంద్రము 60 శాతం, రాష్ట్రం 40శాతం నిధులు భరించాలని చెప్పడం అంటే క్రమక్రమంగా ఈ పథకాన్ని ఆపివేయడమే కేంద్రం ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఇప్పటికే మోదీ ప్రభుత్వం తమ పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులు మంజూరు చేసి ఇతర పార్టీల ప్రభుత్వాలకు తక్కువ నిధులు కేటాయిస్తున్నదన్నారు. రాజ్యాంగపరంగా రాష్ట్రాలకు ఉండే అధికారాలను క్రమక్రమంగా తగ్గిస్తూ ఉందని ఈ స్థితిలో ఈ పథకం అమలు కాకుండా చేయడమేనని ఆయన అన్నారు. ఈ చట్టం ద్వారా కరువు పని కూలీలకు జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### నర్సంపేట ఆర్‌డిఓ కార్యాలయంలో డిటి శివానికి వినతిపత్రం అందించిన ఎఐఎఫ్‌డిఎస్ నాయకులు




**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో డిటి శివానికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలు ఏకరవు పెట్టిన గొంగడి అక్కవ అనే చందంగా ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని, సమయానికి అన్ని సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, స్కూల్ క్యాంపస్‌లో పుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయించే పాఠశాలల పర్మిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉపాధ్యాయ, ఎంఈఓ, డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎఫ్‌ఆర్‌సి డిస్ట్రిక్ట్ ఫీజు రెగ్యులేటరీ కమిటీని వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కాలేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మామునూరును వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**మామునూరును వెంటనే నూతన మండల కేంద్రంగా ప్రకటించి, స్థానిక ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామునూరు మండల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి బిజెపి తరుపున పూర్తి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా మామునూరు ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉండిపోయాయని విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా సాగుతున్న ఈ మామునూరు మండల సాధన పోరాటానికి బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొండి వైఖరి వీడి, మామునూరును నూతన మండలంగా ప్రకటించే వరకు తాము విశ్రమించబోమని, అవసరమైతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే దీక్షలో ఎర్ర విజయ్ కుమార్, మాచర్ల యాదగిరి, బండి సాంబయ్య యాదవ్, సాంబారి కిషోర్, మనె రజనీష్, కెమిడి రమేష్, నల్లతీగల కోటేశ్వర్, మాదిరెడ్డి పాపిరెడ్డి, సింగారపు అరుణ, మన్నె భిక్షపతి, మాచర్ల కుమారస్వామి, దూరిశెట్టి వెంకటలక్ష్మి, మల్లాడి తిరుపతి రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎండి రఫీ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## డిజిపి సివి ఆనంద్‌ను కలిసిన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**ప్రజాపక్షం/రాయపర్తి:**తెలంగాణ రాష్ట్ర డిజిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన సివి ఆనంద్‌ను మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి డిజిపికి సివి ఆనంద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. డిజిపి సివి ఆనంద్ ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరంగల్ మాజీ ఎంపి రామ సహాయం సురేందర్ రెడ్డి మంగళవారం హన్మకొండకు విచ్చేసిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, మాజీ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ హన్మకొండ నగరంలోని అశోక హోటల్లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ సహాయం సుందర్ రెడ్డి వరంగల్‌లో పార్టీ పరిస్థితిని తెలుసుకొని, రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలను వరంగల్ తూరుప నాయకులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీని మరింత విస్తరింపజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు నల్గొండ రమేష్, వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన బాలలకు ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ వరంగల్:** దేశ నిర్మాణంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన బాలలను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ (పిఎంఆర్‌బిపి)2026 కోసం నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ధైర్యసాహసం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలుసంస్కృతి, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన 18 సంవత్సరాల లోపు బాలలు ఈ పురస్కారానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన బాలల ప్రతిభను జాతీయ స్థాయిలో గుర్తించి గౌరవించేందుకు ఈ అవార్డులు అందజేయబడతాయని తెలిపారు. నామినేషన్లు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయని, అర్హులైన బాలల వివరాలను సంబంధిత అధికారులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు గుర్తించి సిఫారసు చేయాలని కోరారు. బాలికలు, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలు, దివ్యాంగులలోని ప్రతిభావంతులను ప్రత్యేకంగా గుర్తించి నామినేషన్లు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్2026 నామినేషన్లకు జూలై 31 చివరి తేదీ కాగా, జిల్లా స్థాయిలో పరిశీలన కోసం సంబంధిత వివరాలను జూన్ 30 లోగా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

## 20న 2వ జాతీయ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/ వరంగల్:** తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో, హైకోర్టుతో సహా జూన్ 20న 2వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్, రాజీకి అనువైన క్రిమినల్, మోటారు ప్రమాద పరిహారం, బ్యాంకు రుణాలు, కుటుంబ వివాదాలు తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు. సంబంధిత శాఖలు, అధికారులు, న్యాయ సేవా సంస్థలు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గరిష్ట సంఖ్యలో ప్రజలు పాల్గొని లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను నియంత్రించండి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను, నిత్యావసర ధరలను నియంత్రించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సమాఖ్య మహాసభ సుగుణమ్మ అధ్యక్షతన పట్టణంలో నిర్వహించగా ఆమె హాజరై మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళా శక్తి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించినపుడే మహిళా అభివృద్ధి సమాజ సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ నెల 10న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయిలు, పట్టణ కార్యదర్శి సోమన్న, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా పాతూరి సుగుణమ్మ, అధ్యక్షురాలు యాదలక్ష్మి , ఉపాధ్యక్షురాలు నిర్మల, ప్రధాన కార్యదర్శి నూర్నిసా, సహాయ కార్యదర్శి అన్నపూర్ణ, కోశాధికారి పద్మ, కార్యవర్గసభ్యులుగా సత్యవతి, యాదమ్మ, విజయ, శోభ, వనజ, సుశీలను ఎన్నుకోవడం జరిగింది.

## ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలు ఈ విద్యా సంవత్సరంలోనే ఏర్పాటు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలో ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఈ విద్యా సంవత్సరంలోనే ఏర్పాటుచేయాలని సిపిఎం జిల్లా నాయకుడు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు గ్రామంలోసిపిఎం మండల కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేకపోవడంతో గ్రామీణ పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి అధిక ఫీజులు కట్టలేక విద్యకు దూరమైపోతున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ నెల 13, 14, 15వ తేదీలలో బచ్చన్నపేట మండలంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు మాసంపల్లి నాగయ్య, మదార్, బెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్‌ను దెబ్బతీసే కుట్రలు ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ వ్యక్తిగత గౌరవం రాజకీయ ప్రతిష్ట సామాజిక సేవా కార్యక్రమాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు కొన్ని మీడియా వర్గాలు నిరాధార ఆరోపణలు, అసత్య కథనాలు ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరం అని మంగపేట మండల యూత్ అధ్యక్షుడు బడిశా ఆదినారాయణ హెచ్చరించారు. ఎటువంటి ఆధారాలు లేకు ం డా, వాస్తవాలను నిర్ధారించుకోకుండా పైడాకుల అశోక్ పేరును కావాలనే వివాదాల్లోకి లాగుతూ ప్రచారం చేస్తున్న వారిపై ఇప్పటికే చట్టపరమైన చర్యలు ప్రారంభమయ్యాయి. తప్పుడు కథనాలు ప్రచురించిన వారిపై, అలాగే వాటిని ప్రోత్సహించిన వారిపై సంబంధిత పో లీస్ స్టేషన్లలో ఫిర్యాదులు నమోదు చేయబడుతున్నా యి. ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను, రాజకీయంగా ఎదుగుతున్న నాయకుడిగా ఉన్న గుర్తింపును దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని మేము భావిస్తున్నాము. బెల్లంకొండ వెంకటేశ్వర్ రావు అలియాస్ భాస్కర్ రావు అనే వ్యక్తి అశోక్ పే రు ను కావాలనే ఇరికించారని సూచించే ఫోన్ సంభాషణ రికార్డులు కూడా సంబంధిత అధికారులకు సమర్పించబడ్డాయి. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపిని జానిజాలు వెలికితీయాలని మేము అధికారులకు డిమాండ్ చేస్తున్నాము. ఫిబ్రవరి నెలలో ఇచ్చిన ఫిర్యాదుల్లో అశోక్ పేరు లేకపోయినా, అనంతరం కొన్ని వర్గాలు ఆయన పేరును జోడించి ప్రచారం చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ మంగపే ట మండలయూత్అధ్యక్షుడు బడిశా ఆదినారాయణ అన్నా రు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

**తీగల సాగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి**

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తీగల సాగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల మద్దతు ధరల పెంచుతూ నిర్ణయం చేసింది మొక్కజొన్నలు గతంలో క్వింటాలుకు 2400 రూపాయలు ఉండగా ఈ సంవత్సరము 10 రూపాయలు అదనంగాపెంచింది దీనికీ ప్రధాన కారణం ఈ రోజు భారత్ అమెరికా ఒప్పందం ప్రకారం మొక్కజొన్నలు దేశానికి దిమ్మ తీసుకోవడానికి విదేశీ దేశాలకు అనుమతిస్తూ భారతదేశ రైతంగానికి ధరలు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ఒక ప్రక్క కాంప్లెక్స్ ఎరువులు సబ్సిడీలు తగ్గిస్తూ కాంప్లెక్స్ ధరలు రైతులకు అందుబాటు లేకుండా పెరిగి పోతున్నాయి. మద్దతు ధరలు మాత్రం ఏమాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడం లేదు గతంలో 12 లక్షల మంది రైతులు సాదా బైనమా దరఖాస్తు పెట్టుకుంటే నేటికి వారికి పట్టాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఏజెన్సీలో రైతులు ఎలాంటి హక్కులు లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆరుగాలం పండించిన పంట అమ్ముకుందామంటే పట్టాలు లేవని ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు రైతులకు అమలు కావడం లేదని వెంటనే ప్రభుత్వం కాస్తు కాలం ఏర్పాటు చేసి రైతులకు రెవెన్యూ రికార్డు ప్రకారంగా కనీసం మీ సేవ పహాని నకల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి యాకుబ్ సురేష్ ఊకే నాగేశ్వర రావు ఎల్లయ్య ఖ్యాతం సూర్యనారయణపాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి

**విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి**

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**గాంధీనగర్ గ్రామపంచాయతీ లో ఈ రోజు గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థరెడ్డి హాజరై విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి స్వయంగా వెళ్లి వారికి భరోసా నిచ్చారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తారు ప్రైవేటు పాఠశాలకు తీసిపోకుండా అన్ని వసతులను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశామని రాష్ట్రంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే ప్రభుత్వ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా కృషి చేస్తున్నామని తప్పనిసరిగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అంటూ గాంధీనగర్ గ్రామం ప్రజలకు భరోసా నిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఉపసర్పంచ్ వల్లపు మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి వార్డు సభ్యులు మాలోత్ శంకర్ తేజావత్ హుని లిక్కి కుమారస్వామి కూరాకుల సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను ఎటిఎంలా వాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఏటీఎంలో వాడు కుంటుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆరోపించారు.భూపాలపల్లి సింగరేణి ఏరియా కెటికె 1 ఇంక్లైన్ లో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను కుట్రలను ఓడిద్దాం. సింగరేణిని కాపాడుకుందాం కార్మిక లోకం ఏకం కావాలని అన్నారు. సింగరేణి ఇన్వాలిడేషన్ ఒక్క సమస్య అయితే, అసలు సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నేటి ప్రభుత్వంలో కార్మికుల జీతాలు ఇవ్వడం కొరకు ఏ బ్యాంకు ఓడి ఇస్తదా అని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనపడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బిల్స్ ఇవ్వకపోగా దాదాపు 55 వేల కోట్ల రూపాయలు సింగరేణి సంస్థకు బాకీ పడ్డదని, దీని వల్ల సింగరేణి సంస్థ దివాళా తీసే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. సింగరేణిలో సుమారు 13 వేల మంది కార్మిక కుటుంబాలకు సంబంధించిన వారసత్వ ఉద్యోగాల మెడికల్ అన్‌ఫిట్ అంశంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గండ్ర ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా మొండిచేయి చూపడం సరికాదని అన్నారు. భూపాలపల్లి అభివృద్ధి అంతా గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం జిల్లాకు ప్రత్యేకంగా చేసిన అభివృద్ధి ఏదీ కనిపించడం లేదని ఆయన విమర్శించారు. భూపాలపల్లిని జిల్లాగా ఏర్పాటు చేయడం, మెడికల్ కాలేజీ మంజూరు చేయడం వంటి కీలక నిర్ణయాలు గత ప్రభుత్వంలోనే తీసుకున్నట్లు గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు అవసరమైన వసతులు ఎక్కడ లేని విదంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వంటి సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వంలో అమలు చేశామని పేర్కొన్నారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి పనితీరు ఎలా ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు.

### మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలి

ఈ నెల 12వ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే హరీష్ రావు భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రానున్నట్లు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ నాయకులు సిద్ధు, బడితల సమ్మయ్య స్థానిక నాయకులు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## నీరుకుల్లలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల స్థలంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని నీరుకుళ్ళ, పెంచికలపేట, కేశవాపురం గ్రామాల ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా నీరుకుళ్ళ బడి ఎంపికైనట్లు ప్రచారం కావడంతో హర్షం వ్యక్తమైంది. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో నీరుకుళ్ళ బడికి పూర్వ వైభవం వస్తుందని.. వేలాది మంది విద్యార్థులతో బడి మళ్ళీ కళకళలాడుతుందని ఈ మూడు గ్రామాల ప్రజలు భావించారు. ఇటువంటి సమయంలో నీరుకుళ్ళకు మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఇతర ప్రాంతానికి తరలిస్తున్నారనే ప్రచారంతో మూడు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కావలసిన 4 ఎకరాల స్థలం ఉందని, ఎక్కడికి తరలించకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎంతోమంది విద్యావంతులను తీర్చిదిద్దిన నీరుకుళ్ళ బడి స్థలంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ మూడు గ్రామాల ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే ను కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాద భీమా చెక్కును అందజేసిన సిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** రోడ్డు ప్రమాదం మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చే తుల మీదుగా మంగళవారం ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్. కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆర్. సతీష్ గత సంవత్సరం మే 15వ తారీకు స్టేషన్ ఘన్ పూర్ మ ండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు. దీనితో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతు ల మీదుగా 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మరణించిన కానిస్టేబుల్ కు టుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందజేయాలని సిపి అ ధికారులను ఆదేశించారు. అదనపు డిసి పిలు రవి, సురేష్ కుమార్, సూపరింటెండ్ సంధ్య, సహాయకులు తులసి పాల్గొన్నారు

## వానకొండ గుట్ట మైనింగ్ అనుమతుల రద్దు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల మండలంలోని వానకొండ గుట్టపై మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను జిల్లా కలెక్టర్ రద్దు చేశారు. డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ, టిపిసిసి సభ్యులు డా. లక్ష్మి నారాయణ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపోరాటం, మండల ప్రజల సహకారంతో ఈ నిర్ణయం సాధ్యమైందని నాయకులు తెలిపారు. ప్రజల సంకల్పానికి, నిరంతర ఉద్యమానికి ఇది ఘన విజయమని పేర్కొంటూ సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ

**ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిడి హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అతి త్వరలో అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని, ప్రజలకు ఇళ్ల పంపిణి విషయంలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## సిరబోయిన కరుణాకర్‌ను పరామర్శించిన నాయకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,హనుమకొండ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో మోకాళ్ళకు సర్జరీ చేయించుకున్న సందర్భంగా హనుమకొండ హనుమాన్ నగర్ లోని వారి గృహంలో బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమనాదం శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది బిల్ల ప్రభాకర్ కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సిరబోయిన కరుణాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నివాళులర్పించిన సర్పంచ్ మలహాల్ రావు

**ప్రజాపక్షం /నడికూడ :** నడికూడ మండల కేంద్రానికి చెందిన దుప్పటి రాధా అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని స్థానిక సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు తెలియజేశారు. సర్పంచ్ వారి వెంట ఉపసర్పంచ్ సంపత్,వార్డ్ నెంబర్ దుప్పటి ఐలయ్య,సదానందం,మల్లేష్, వివిధ పార్టీ నాయకులు ఉన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కులు,వర్కు బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని మండలవిద్యాశాక అధికారి మొగిలిచేర్ల చంద్రమౌళి అన్నారు .మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు,గురకుల పాఠశాల,కస్తూర్బ గాంధి పాఠశాలతో పాటు ప్రైమరి,ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు దాదాపుగా పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కులు,వర్కు బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి,ఉపాధ్యాయులు రవిందర్ రెడ్డి,సిఆర్‌పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి

### ఎఐఎఫ్ డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎల్. వి. గిరిరాజ్ గౌడ్ కు ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగే అనుచందంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం జూన్ 15వ తేదీన అన్ని విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నాయి ,కానీ ఇప్పటివరకు ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్,ఎంఇఒ, డిఇఒ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ నేడు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆశలను ఆసరాగా చేసుకుని వారికి అనేక మాయమాటలు ప్రచార ఆర్భాటాలతో అరచేతిలో వైకుంఠం చూపించి అడ్మిషన్ చేసుకొని ఆ తర్వాత అడ్మిషన్, బుక్స్ ,స్టేషనరీ, డెవలప్మెంట్, ల్యాబ్, లైబ్రరీ, గేమ్స్, ఐఐటి, నీట్ ఫౌండేషన్, ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ ఫీజులు అంటూ అనేక రకాల ఫీజుల పేరుతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తూ, వారి రక్తాన్ని జలగల్ల జుర్రుకుంటున్న స్థితి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంపు

### క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**అండర్ 12 అండర్ 14 అండర్ 16 అండర్ 19 క్రీడాకారులకు మూడు గ్రౌండ్స్ లలోటోర్నమెంట్స్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గత 4 రోజులుగా సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ క్రీడాకారులకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం, శనిగపురం గ్రౌండ్, సిద్ధార్థ గ్రౌండ్ లలో అండర్ 12, అండర్ 14, అండర్ 16, అండర్ 19, క్రీడాకారులకు ఎంతో ఉత్సాహంగా ఉత్కంఠ భరితంగా టోర్నమెంట్స్ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నేడు ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ మానుకోట జిల్లా క్రీడాకారులు గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆకాంక్షించారు. భవిష్యత్తులో రంజి, ఐపిఎల్ జాతీయ జట్టుల్లో స్థానం సంపాదించుకునేలా మానుకోట క్రీడాకారులు ఎదగాలని బి అజయ్ సారధి రెడ్డి కోరారు. ఈ టోర్నమెంట్ లో చీఫ్ కోచ్ మెతుకు కుమార్, అసిస్టెంట్ కోచ్ తోట వినయ్ కుమార్, పిట్టల శ్రావణ్, పరమేశ్వర్, సాద్విత్ రెడ్డి, చరిత్ రెడ్డి, టోర్నమెంట్ స్కోరర్ ధర్మచరణ్ రెడ్డి ,అనిర్వేశ్, తరుణ్, మనీష్ ,అవినాష్, జైనీల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో గ్రామ పంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలను గ్రామ పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గ్రామ పంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని పంచాయతీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా ఈ నెల 13న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఎంపీడీఓలకు, 22న కలెక్టర్లకు వినతి పత్రాలను అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ తొర్రూరు ఏరియా అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాద్య బీకు, రాష్ట్ర నాయకులు గాదరబోయిన సంతోశ్, మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## దేవిలాల్ తండాలో దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని దేవిలాల్ తండాలోని గిరిజన సోదర సోదరీమణుల ఆహ్వానం మేరకు నిర్వహిస్తున్న దుర్గమ్మ పండుగ వేడుకల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారి ఆత్మీయ అభినందనలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ సమాజానికి గర్వకారణమని అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పెద్దలు, మహిళలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్మిషన్లు పెంచితే పాఠశాలలు మూతపడే పరిస్థితి రాదు

### జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మూర్తి

### మూతపడ్డ బాబూనాయక్ తండా పిఎస్ ప్రారంభం

### అడ్మిషన్లు పెంచిన ప్రతిమను అభినందించిన డిఇఒ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**విద్యాసంవత్సరం ప్రారంభంలోనే పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచితే పాఠశాలలు మూతపడే పరిస్థితే రాదని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో రెండు సంవత్సరాలుగా మూతపడి ఉన్న బాబూనాయక్ తండా పిఎస్‌ను తెరిపించాలని సర్పంచ్ కోరడంతో మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బాబూనాయక్ తండా ప్రాథమిక పాఠశాలను ఈ విద్యాసంవత్సరం తెరిపించి పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించారు. సర్పంచ్ తమ్ముడి పిల్లలతో సహా 15 మంది విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభోత్సవం, పత్తిపాక ప్రాథమిక పాఠశాలల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే వసతులు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఒక ఉపాధ్యాయుడిని ఇస్తామని డిఇఓ హామీ ఇచ్చారు. పత్తిపాక సిఎస్‌లో అడ్మిషన్లు పెంచిన ప్రతిమను డిఇఓ అభినందించారు. పాఠశాలకు ఏది కావాలన్నా తాను సహకరిస్తానని డిఇఓ హామీ ఇచ్చారు. అనంతరం గార్ల కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ డిఇఓ మాట్లాడుతూ తరగతి గదుల్లో ఐఎఫ్‌బి ప్యానల్స్ ఉపయోగించి, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న సివిల్ పనులు పరిశీలించి తరగతి గదులు, టాయిలెట్స్,పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిఇతో మాట్లాడారు. నోట్స్‌బుక్స్, టెక్ట్స్ బుక్స్, లైబ్రరీ బుక్స్ వచ్చాయా అని అడిగి వాటిని పరిశీలించారు. కంప్యూటర్, ఐఎఫ్‌బి ప్యానల్స్ వర్కింగ్‌లో ఉండాలని ఆదేశించారు. పాఠశాలలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆకర్షణీయంగా కనిపించాలని డిఇఓ సూచించారు. జిసిడిఓ వై.గాయత్రి, ఏఎంఓ వెంకటేశ్వర్లు, సిఎంఓ సురేష్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సిరి, ఎంఇఓ వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## ఆధునిక హంగులకు అడ్రస్ ఆ పెట్రోల్ బంక్...

### సేవే ఆయన లక్ష్యం....

### డ్రైవర్లకు ప్రయాణికులకు విశ్రాంతి గదులు

**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ రాష్ట్రంలో వేలాది పెట్రోల్ బంకులు ఉన్నాయి, కానీ ములుగు జిల్లాలోని జవహర్ నగర్ గ్రామంలో ఉన్న పెట్రోల్ బంక్ వ్యవస్థాపకులు పద్మారావు ఆధ్వర్యంలో దాదాపు మూడెకరాల భూమిలో బంక్ విశ్రాంతి గదులు, త్రాగునీరు సౌకర్యం, హోటల్ సౌకర్యం, బాత్రూం ట్రైలర్స్, షవర్లు, బెడ్స్ ఇలా చాలా సౌకర్యాలు ఏర్పాటు చేసి లారీ డ్రైవర్లు గానీ ప్రయాణికులు గానీ రాత్రివేళలో ప్రయాణం చేసే సమయంలో నిద్ర వస్తుంది, అందువలన ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. దీనికి సహాయంగా డ్రైవర్లకు ప్రయాణికులకు సేద తీర్చేందుకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు.




అలాగే వంట చేసుకుని కూడా భోజనం చేయవచ్చు. అలాంటి సౌకర్యాలు కూడా ఉన్నాయని వారు తెలిపారు.

**నిరుద్యోగులను కూడా ఆదరిస్తున్న బంక్ యజమాని**

ములుగు జిల్లాలో జవహర్ నగర్ పెట్రోల్ బంక్ యజమాని పద్మారావు ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న నిరుపేద కుటుంబాలు నిరుద్యోగులకు కూడా ఆ పెట్రోల్ బంక్‌లో మహిళలు, యువకులకు ఉద్యోగాలు ఇచ్చి ప్రతి నెల జీతాలు ఇస్తూ వారి కుటుంబాన్ని ఆదుకున్న ఘనత వారికి దక్కిందని పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న నిరుపేద కుటుంబాలు నిరుద్యోగులు అంటున్నారు.

**పెట్రోల్‌బంక్‌కు 9 సంవత్సరాలైనా ఇంకా అభివృద్ధి పనులు...**

జోహార్‌నగర్‌లో ఉన్న పెట్రోల్ బంక్ ఇప్పటికి దాదాపు 9 సంవత్సరాలు కావచ్చినా ఇంకా ఆ బంక్‌లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు లారీ డ్రైవర్లకు ప్రయాణికులకు రాత్రి డైవింగ్ చేస్తున్న సమయంలో నిద్ర వస్తుంది. అందువలన నిద్ర పోయేందుకు డ్రైవర్లకు ప్రయాణికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు జిల్లాలో ఉన్న డ్రైవర్లు యజమానిని అభినందించారు.

**అభివృద్ధి చేయడమే లక్ష్యం..**
**బంక్ యజమాని పద్మారావు**

సహాయం చేయడం అంటే నాకు చాలా సంతోషమని పెట్రోల్ బంక్ యజమాని పద్మారావు అన్నారు. ములుగు జిల్లాలోని జహానగర్ గ్రామంలో ఇప్పటికీ 9 సంవత్సరాలుగా పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసి చిన్న చిన్నగా అన్ని అభివృద్ధి పనులు చేసి డ్రైవర్లకు ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించి సహాయం చేయడమే నా లక్ష్యమని వారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే పెట్రోల్ బంక్‌లో ఇలాంటి సౌకర్యాలు ఎవరు చేయలేదని నాకు అన్ని సౌకర్యాలు ఉండి అందరికి సహాయం చేయడం అంటే చాలా సంతోషంగా ఉంటుందని అన్నారు. అందువలన ఇంకా అభివృద్ధి చేసి నిరుపేదలకు కూడా ఆదుకుంటానని వారన్నారు.

# రైతాంగ పోరాట వీధి నాటక ఆటపాట

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** వీర తెలంగాణ పోరాట వీధి నాటక ఆటపాట కార్యక్రమాన్ని మండలంలోని పసర రామాలయం వద్ద బుధవారం సాయంత్రం ప్రదర్శిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ భువనగిరి ప్రజా నాట్యమండలి కళాకారుల నృత్య కళారూపం కళ్లకు కట్టినట్టుగా తెలంగాణ వీర సాయుధ పోరాటాన్ని ప్రజల ముందు ఉంచుతారని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు లు హాజరవుతున్నారు కావున కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు రైతులు మహిళలు కార్మికులు ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకొని చారిత్రాత్మకమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని అన్నారు.

# నేడు పసరలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామ సభ నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు గ్రామాభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ఈ గ్రామ సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు గ్రామ పంచాయతీ పరిధిలో నివసిస్తున్న ప్రతి కుటుంబం నుంచి సభ్యులు గ్రామ సభకు హాజరై గ్రామ అభివృద్ధికి సంబందించిన ప్రణాళికల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే గ్రామ సభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# ద్విచక్ర వాహనం, ఆర్‌టిసి బస్సు ఢీ

### నలుగురికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ సమీపం గొల్లపల్లి ప్రధాన రహదారిపై మంగళవారం ద్విచక్ర వాహనానికి ఆర్‌టిసి బస్సు ఢీ కొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం పరకారం వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపల్లి గ్రామానికి చెందిన గాజర్ల కమలాకర్ తన భార్య మానస లక్ష్మి, కుమారుడు సిద్దిక్, కూతురు సాత్వికతో కలిసి చెల్పూర్‌లో షాపింగ్ పూర్తి చేసుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో గొల్లపల్లి రహదారిపై ఎదురుగా నారాయణపురం నుండి వస్తున్న ఆర్‌టిసి బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీనితో నలుగురు రోడ్డుపై పడిపోవడంతో వారికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర విభాగంలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్




**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన, సంఘం బలోపేతమే ధ్యేయంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె ఐజెయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాళేశ్వరంలో జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్‌కార్డు సభ్యుడు సామల శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంకణాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్టులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్‌కార్డుల జారీ, ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టు ప్రొటెక్షన్ యాక్ట్ అమలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గమని, రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయుల సంక్షేమం కోసం టియుడబ్ల్యుజె కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. అక్రిడిటేషన్లు, హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ప్రతి జర్నలిస్టుకు అందేలా సంఘం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రతి పాత్రికేయుడు సంఘంతో అనుబంధం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సంఘ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకమని పేర్కొంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వాలు నమోదు చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ నెల 29న భూపాలపల్లిలో నిర్వహించనున్న జిల్లా మాససభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు సట్ల మురళి, ఎంఎల్ఎన్ మూర్తి, శ్రీశైలం, ప్రవీణ్‌కుమార్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, మూబిన్, ్ధబిన్ అధ్యక్షుడు సాంబయ్య, రజనీకాంత్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

### కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన 15 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భూపాలపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, దశాబ్దానికి పైగా అధికారంలో ఉండి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పనలో విఫలమైన వారు ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. భూపాలపల్లిలో భూముల కబ్జాలు, కుటుంబ పాలన, కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వడం తప్ప ప్రజలకు ప్రయోజనం కలిగే కార్యక్రమాలు జరగలేదని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కీలక పదవులు చేపట్టినా నియోజకవర్గానికి ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నాయకత్వంలో భూపాలపల్లి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేవలం 30 నెలల్లోనే విద్య, రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. గతంలో వివాదాస్పదంగా ఉన్న భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో పారదర్శక పాలన కొనసాగుతోందని, ప్రజా ధనం వృథా కాకుండా కౌన్సిల్ తీర్మానాల మేరకే ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా వ్యాపారాలు, గృహ నిర్మాణాలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సత్తన్న ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

### రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి తీగల సాగర్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తీగల సాగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల మద్దతు ధరల పెంచుతూ నిర్ణయం చేసింది మొక్కజొన్నలు గతంలో క్వింటాలుకు 2400 రూపాయలు ఉండగా ఈ సంవత్సరము 10 రూపాయలు అదనంగాపెంచింది దీనికి ప్రధాన కారణం ఈ రోజు భారత్ అమెరికా ఒప్పందం ప్రకారం మొక్కజొన్నలు దేశానికి దిమ్మ తీసుకోవడానికి విదేశీ దేశాలకు అనుమతిస్తూ భారతదేశ రైతంగానికి ధరలు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు ఒక ప్రక్క కాంప్లెక్స్ ఎరువులు సబ్సిడిలు తగ్గిస్తూ కాంప్లెక్స్ ధరలు రైతులకు అందుబాటు లేకుండా పెరిగి పోతున్నాయి మద్దతు ధరలు మాత్రం ఏమాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడం లేదు గతంలో 12 లక్షల మంది రైతులు సాదా బైనమా దరఖాస్తు పెట్టుకుంటే నేటికి వారికి పట్టాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు ఏజెన్సీలో రైతులు ఎలాంటి హక్కులు లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆరుగాలం పండించిన పంట అమ్ముకుందామంటే పట్టాలు లేవని ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు రైతులకు అమలు కావడం లేదని వెంటనే ప్రభుత్వం కాస్తు కాలం ఏర్పాటు చేసి రైతులకు రెవెన్యూ రికార్డు ప్రకారంగా కనీసం మీ సేవ పహాని నకల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు 2025లో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి యాకుబ్ సురేష్ ఊకే నాగేశ్వరరావు ఎల్లయ్య ఖ్యాతం సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా 126 వ వర్ధంతి

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లోని మన్య సీమ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భగవాన్ బిర్సాముండా 126 వ వర్ధంతిని పురస్కరించుకొని పోరాట యోధునికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మన్య సీమ నాయకులు తాటి నాగరాజు మాట్లాడుతూ, అయినా చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ఆదివాసుల హక్కుల కోసం ఆంగ్లెయ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ఆదివాసి మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సముండా భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో గిరిజనుల హక్కుల పరిరక్షణలో అగ్రగాన్యుడిగా నిలిచి బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటు చేసి అతి చిన్న వయసు 25 సంవత్సరాలకే ఆదివాసుల హక్కులకై పోరాడి అసువులు బాసి అమారుడైన బిర్స ముండా కు ఘన నివాళులు అర్పిస్తూ ప్రతి ఆదివాసి గూడెలలో గ్రామాలలో ఆదివాసి అమర వీరులను స్మరించుకుంటూ వర్ధంతిలు జయంతిలు చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు, ఆక తిరుమలరావు, తాటి సునీల్, పెద్దల రాంబాబు, మన్య సీమ జిల్లా నాయకురాలు తోలేం సౌమ్య, వాగబోయిన లావణ్య పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నేత నవదీక్షిత్ ఆర్మీకి ఎంపిక

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కమిటీ సభ్యుడు నాచగోని నవదీక్షిత్ భారత సైన్యానికి ఎంపికవడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవదీక్షిత్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడిన నవదీక్షిత్ ఇపుడు దేశ సేవకు ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రజల కోసం, దేశం కోసం ప్రాణత్యాగాలకైనా వెనుకాడకుండా ఆయన తన బాధ్యతను నిర్వహిస్తారనే నమ్మకం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ, నాయకులు రవి, అఖిల్, రాజేష్, చరణ్ తేజ, శ్రీధర్, హరి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిఓ రఘురామకృష్ణకు కారోబార్ల సన్మానం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిషత్ అధికారి రఘురామకృష్ణను మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల కారోబార్లు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలో కారోబార్లు అంతా కలిసి ఆయన శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి, పంచాయితీల బలోపేతానికి మరింత కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు ప్రభాకర్, శ్రీనివాస్, నాగయ్య, రాజు, చంద్రశేఖర్, బాబుగౌడ్, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి సురేందర్‌రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మాజీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు రామసహాయం సురేందర్‌రెడ్డి మంగళవారం తొర్రూరుకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు, రామసహాయం క్రిష్ణకిశోర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోశ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, బిజ్జాల వరప్రసాద్‌తో పాటు పలువురు సమావేశమై సమకాలిన రాజకీయాలపై చర్చించి వారి సలహాలను స్వీకరించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు నలుగురి రామలింగం, నాయకులు ధర్మారపు మహేందర్, వెల్తూరు మల్లేశం, మిట్టకోల లక్ష్మణ్, గడీల పుల్లయ్య, యాకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే మున్సిపల్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణకు వ్యతిరేకంగా అసమ్మతి నేతలు ఒక్కటై ప్రత్యేక సమావేశం నిర్వహించి.. నియోజక వర్గం ఇంచార్జి హరి కృష్ణపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. నియోజకవర్గంలోని సీనియర్లు నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరు ఒక్కటై కలసి కట్టుగా ఉండి.. పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని.. వచ్చే మున్సిపల్. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిసింది. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్యనేతల సమావేశంలో పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం,జిల్లా ఆర్టీఏ సభ్యుడు లక్కరసు సూర్యవర్మ, సీనియర్ నేతలు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, నరకుల శివప్ప, గూండేటి శ్రీనివాస్, నాయిని నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ముఖ్యకర్తల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, కార్యకర్తల కష్టసుఖాలపై చర్చించినట్లు సమాచా రం. సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ వ్యవహారశైలి, ఒంటెద్దు పోకడలపై ముఖ్య నేతలు తీవ్రస్థాయిలో గళమెత్తారు. నియోజక వర్గం ముఖ్యనేతలకు, కార్యకర్తలకు ఇంచార్జి హరికృష్ణ అందుబాటులో ఉండక పోవటం, ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవటం. పార్టీలో సీనియర్లను విస్మరించి కొందరిని మాత్రమే ప్రోత్సహిస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. సిద్దిపేట నియోజక వర్గంలో సిఎం ఎనుమల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నామినేటెడ్ కార్పొరేషన్, జిల్లా స్థాయి పదవులను భర్తీ చేశారని, ఇందులో నియోజకవర్గం ఇంచార్జి ప్రమేయం ఏమాత్రం లేదన్నారు. నామినేటేడ్ పదవులను సైతం భర్తీ చేయకుండ అడ్డుకుంటున్నారని కార్యకర్తలకు విన్నవించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆ దేశాల మేరకు సీనియర్ నాయకులు కలసి పనిచేయాలని నిర్ణయించటంతో పార్టీ అభివృద్ధి కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు స మాచారం. నియోజకవర్గం ఇంచార్జి హరి కృష్ణ పార్టీలోని నాయకులను,కార్యకర్తలను గ్రూపులుగా విభజించి పాలిస్తున్నట్లు ఆరోపించారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోకుండ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పార్టీకి తీరని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రుల పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలను సైతం నియోజక వర్గం ముఖ్యనేతలకు సమాచారం ఇవ్వటం లేదని చర్చించారు. ఇకను నుండి సీనియర్ నాయకులం అందరం ఒక్కటిగా ఉండి కలసి పనిచేస్తామని, 24 గంటలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని నిర్ణయం తీసుకున్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇంచార్జి హరికృష్ణను మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. నియోజకవర్గం ఇంచార్జి మార్చాలని పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. పార్టీ అధికారంలో ఉన్నప్పటికి అధికారులు సైతం కాంగ్రెస్ నేతలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు. నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా కృషిచేస్తామన్నారు. ఏది ఏమైనప్పటికి నియోజకవర్గంలో ముఖ్యనేతలు ఒక్క తాటిపైకి రావటం సిద్దిపేట రాజకీయ వర్గాల్లో చర్చనీయంశంగా మారింది. ఈ ముఖ్యనేతల సమావేశానికి ఇంచార్జి హరికృష్ణ వర్గ నేతలు దూరంగా ఉన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందా లేదా.. వేచిచూడాల్సిందే!

# పెండింగ్‌లో ఉన్న క్రిమినల్, సివిల్ కేసులను పూర్తి చేయాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్, సివిల్ కేసులను వెంటనే పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా ప్రధానన్యాయమూర్తి సాయి రమాదేవి ఆదేశించారు. మంగళవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లోడిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటి సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈనెల 20న జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ కేసుల పరిష్కార విషయంలో వేగం పెంచి రాష్ట్రంలో అత్యధిక కేసుల పరిష్కారంలో ముందు వరుసలో ఉండేవిధంగా న్యాయ, పోలీసు అధికారులు పనిచేయాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కారమయ్యేవిధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా కలెక్టర్ హైమావతి, వివిధ కోర్టుల జడ్జిలు, పబ్లిక్ ప్రాసిక్యూషన్ లాయర్లు,ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణ చికిత్సకు పెద్దపీట:డా.సాయిరాం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** నవజాత శిశువుల ఆరోగ్య సమస్యలు పరిష్కరించడానికి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో నిపుణుడైన డిఎం నియోనాటాలజిస్ట్ సేవలు 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా తీసుకొచ్చామని డాక్టర్లు సాయిరాం,రమేశ్ నాయక్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు పుట్టుకతో తక్కువ బరువు,కొన్ని వారాల ముందే జన్మించిన శిశువులు,కొన్ని అవయవాలు అభివృద్ధి చెందకుండానే జన్మించిన శిశువులకు అవసరమైన చికిత్సలు సిరి హాస్పిటల్‌లోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యునిట్‌లో అనుభవజ్ఞులైన డిఎం నియోనాటాలజిస్ట్ డాక్టర్ అనిల్ అందుబాటులో ఉంటూ శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. సిద్దిపేట పరిసర ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం సిరి హాస్పిటల్ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి ఇమ్రాన్,వైద్య బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/అల్లాదుర్గంః** మండలం లోని ఆయా పాఠశాల పదవ తరగతి పరీక్షల్లో 560కి పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అల్లాదుర్గం మండల విద్యార్థులను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి వారి కృషిని అభినందించారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, వారి విజయానికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.

# పందిల్ల వాగుపై బ్రిడ్జిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

## రైతు రక్షణ సమితి అధ్యక్షుడు డిమాండ్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ మండల పరిదిలోని పందిల్ల గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసి బ్రిడ్జి పై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి డివిజన్ అధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పందిల్ల వాగుపై నిర్మించిన బ్రిడ్జిను పలువురితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలుకతుర్తి నుండి సిద్దిపేట వరకు నూతనంగా ఏర్పాటు చేసిన జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా పందిల్ల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి హెచ్చరిక బోర్డులు, వంతెన ఇరుపక్కల ఇనుప వాల్స్‌లు ఏర్పాటు చేయక పోవడంతో అనేక ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. బ్రిడ్జి చాలా ఎత్తులో ఉన్న కారణంగా కొద్ది రోజు క్రితం ట్రాక్టర్ , కారు, బైకులు ఆదుపు తప్పి వరుసగా రోడ్డు కింద పడి తీవ్రగాయల పాలు కాగా అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. బ్రిడ్జిపై దాదాపు ఐదుగురు ఎదురు ఎదురుగా వచ్చి వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో తమ ప్రాణాలు పోగొట్టుకొగా మరి కొంత మంది తీవ్రమైన గాయాలతో అసుపత్రి పాలయ్యారని పేర్కొన్నారు. కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన వంతెనపై హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. వెంటనే బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండ చూడాలని రోడ్డుభవనాల శాఖ అధికారులను కోరారు.

# పదిలో ఉత్తమ ప్రతిభ.. కలెక్టర్ ప్రశంస

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం అందజేశారు. ఇందులో భాగంగా నిజాంపేట మండలం నార్లపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని 564 మార్కులతో మండల టాపర్ గా నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. అంతే కాకుండా బాసర త్రిబుల్ ఐటీలో కూడా స్థానం సంపాదించిం ది . ఐశ్వర్య కు కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందజేసి చదువుపై దృష్టి పెట్టిజీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ టిఎన్‌జిఒ భవన్‌లో ఉద్యమకారుల సమావేశం



**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియలో ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరికీ న్యాయం చేయాలని మెదక్ జిల్లా ఉద్యమ జెఎసి సమన్వయ కమిటీ నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కె. కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించిన నేపథ్యంలో మెదక్ జిల్లాలో ఉద్యమకారుల అభిప్రాయాలు సేకరించేందుకు నేటి సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని టిఎన్‌జిఒ భవన్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారు, శారీరక వికలాంగులైన వారు, ఉద్యమ కేసులు ఎదుర్కొన్న వారు, జైలు నిర్బంధానికి గురైన వారిని గుర్తించేందుకు ప్రాతిపదికను రూపొందించిందన్నారు. అయితే తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విద్యార్థులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక్షంగా పాల్గొని తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలో జరిగిన వివిధ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులందరినీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మెదక్ మండలం, మెదక్ పట్టణం, హావేలీ ఘనపూర్, పాపన్న పేట, కొల్చారం, వెల్దుర్తి మండలాలకు చెందిన ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు కొండల్ రెడ్డి, సడిమెల యాదగిరి, కంది శ్రీనివాస్ రెడ్డి, శంకర్ దయాళ్ చారి, బొందుగుల నాగరాజు, పీడీ ఆనందం, భూపాల్ రెడ్డి, కుమార్ మామిడి, బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, సత్యం, మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శికి సన్మానం



**ప్రజాపక్షం/నర్సాపూర్ః** నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరుడి తుల్చమ్మ బిక్షపతి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరుడి తుల్చమ్మ బిక్షపతి మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా అచ్చంపేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ గ్రామంలోని సమస్యల పట్ల స్పందించి వారి సమస్యలు పరిష్కరించేవాడని అన్నారు. గ్రామస్తులతో కలిసిమెలిసి సామరస్యంగా సమస్యలు తెలుసుకుని వాటిని అధికారులకు విన్నవించి పరిష్కరించే వాళ్లని ఇన్ని సంవత్సరాలుగా గ్రామంలో సేవలు అందించిన శ్రీనివాస్ మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. అచ్చంపేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా పని చేసిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నూతన కార్యదర్శిగా శ్రావణి సింధూజ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన కార్యదర్శి శ్రీనివాస్ కు వీడ్కోలు పలకగా నూతన గ్రామ కార్యదర్శి శ్రావణి సింధుజకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరుడి తుల్చమ్మ బిక్షపతితో పాటు ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఆంజనేయులు, ప్రవీణ్, కృష్ణ, నరసమ్మ, లక్ష్మి , అంగన్వాడీ టీచర్ జ్యోతి, గ్రామ పెద్దలు గోవర్ధన్, ఆంజనేయులు, నర్సింహులు పాల్గొన్నారు.

# ఎల్‌ఒసి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన పిట్ల శంకరప్ప వెన్నుపూసతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున అతని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ. 2లక్షల ఎల్‌ఓసీ చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ తదితరులు ఉన్నారు.

# వెల్దుర్తి కార్యదర్శిని సన్మానించిన మిత్రులు



**ప్రజాపక్షం/వెల్దుర్తిః** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ ను మంగళవారం తనతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న చిన్ననాటి మిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి కార్యదర్శిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రమైన వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో కృష్ణతో కలిసి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేశామని, మాతోపాటు చదువుకున్న మిత్రుడు అదే గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి మంచి సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని ఈ సందర్భంగా వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో శాకారం వెంకటేష్ గౌడ్, జగ్గా అశోక్ గౌడ్, ఎండి మజార్, శ్రీనివాస్ గౌడ్, కమ్మరి వెంకట్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ చందర్ గుప్తా, శంకర్ చారి, బాలరాజ్, చింతల రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలు కృషి చేయాలి

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పార్టీ సభ్యత్వ న మో దు నియోజకవర్గ ఇంచార్జ్ తుల ఉమ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్ర ంలో బీఆర్ఎస్ మం డల అధ్యక్షులు గుజ్జు ల రాజిరెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎ న్నికల సమయంలో ఇచ్చిన హా మీలను అ మలు చేయడంలో పూ ర్తిగా విఫలమైంద ని, ముఖ్యంగా రైతులకు రుణమాఫీ , యు వతకు ఉద్యోగాలు, మహిళలకు భరో సా వంటి కీలక హామీలను నెరవేర్చకుండా ప్ర జలను మోసం చేసిందని ఆరోపించారు. బూతు ఇంచార్జ్‌లు బాధ్యతగా పనిచేసి పార్టీ సభ్యత్వ నమోదు పెంపుకు పూర్తి స్థాయిలో కృషిచేయాలని సూచించారు. కా ర్యక్రమం లో బీఆర్ఎస్ మండల సీనియ ర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావుల వద్ద ఇసుకకు అనుమతులతో ఇబ్బందులు



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ మూల వాగు పక్కనగల వ్యవసాయ బావుల వద్ద ఇసుకకు అధికారులు అనుమతులు ఇస్తున్నారని, ఇసుక తీసే ప్రాంతం రైతుల వ్యవసాయ బావులకు దగ్గరగా ఉండడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని, కావున సంకెపెల్లి వాగు నుండి ఇసుకకు అధికారులు అనుమతులు ఇవ్వాలని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ మూలవాగు నుండి ఇసుకకు నెలకు ఒక సారి ,15 రోజులకు ఒకసారో అనుమతులు ఇవ్వడం తో భవననిర్మాణ కార్మికులు, ఇంటి యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి ప్రతిరోజూ ఇసుక, మొరం, మట్టికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కోరపల్లి గ్రామంలో బడిబాట

**ప్రజాపక్షం/జమ్మికుంట :** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలకనుగుణంగా జయశంకర్ బడి బాటలో భాగంగా మంగళవారం కోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు లు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపిస్తే కలిగి లాభాలను గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సంవత్సరం ప్రా థమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ను ప్రభుత్వ ఆదేశానుసారం ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రీ ప్రైమరీ విషయమై తల్లిదండ్రులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కోరపల్లి గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడికే పంపాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గు డిమిల్ల బలరాం,విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందర్ రెడ్డి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంటలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్‌తో కలిసి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనాలను సవరిస్తూ మే 30న జి.వో.నం.6ను రాష్ట్ర ప్రభుత్వం 3 జోన్లుగా కార్మికులను 4 కేటగిరీలుగా విభజించిందని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట ఏరియాలోని సీడ్ మిల్లులు, కాటన్ జిన్నింగ్ మిల్లులు, పాల డైరీలు, సామిల్లులు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్, పెట్రోల్ పంపులు, హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోంలలో ఈ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, పెండింగ్ సమస్యలపై కార్మిక సంఘాలతో ఈడీ కమిటీ చర్చలు జరపాలని, విద్యుత్ బస్సులు ఆర్టీసీ నడిపేలా విధాన మార్పులు చేయడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించి మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం రైతు డిస్కాం అనే పేరుతో కొత్త డిస్కాం ఏర్పాటు చేసిందని ఇది రైతులకు, సామాన్య, మధ్య తరగతి వినియోగదారులకు తీవ్ర నష్టదాయకమైందన్నారు. దీనని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కాంలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.45,398 కోట్లను వెంటనే విడుదల చేయాలని సిఐటియు కోరుతుందన్నారు. భవన నిర్మాణం కార్మికులకులకు హెల్త్ టెస్టులు రద్దు చేసి ఇన్సూరెన్స్ కంపెనీల ఇచ్చిన స్కీంలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిలో ఉన్న నేపథ్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రావుల ఓదేలు, పుల్లూరి రాములు, సాగర్ల కుమార్, బోల్ల రాజు, కోండ్ర క్రాంతి, మారేపల్లి కిరణ్, మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

## వైద్య పరికరాలు, రికార్డుల పరిశీలన

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108 కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి మంగళవారం ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న 108 అంబులెన్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా ముత్తారం మండలంలో అందుతున్న అత్యవసర వైద్య సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అంబులెన్స్‌లోని వైద్య పరికరాల పనితీరు, అత్యవసర ఔషధాల (మందుల) లభ్యత, సిబ్బంది హాజరు, పని తీరుతో పాటు పలు రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో 108 సేవల నిర్వహణ తీరుపై ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**సమయస్ఫూర్తితో సేవలు అందించాలి :** ఈ సందర్భంగా కోఆర్డినేటర్ కుమారస్వామి మాట్లాడుతూ.. అత్యవసర కేసులు వచ్చిన వెంటనే సిబ్బంది క్విక్ రియాక్షన్ టైంతో స్పందించాలని, సమయస్ఫూర్తితో ప్రాణరక్షణ సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భిణీల ప్రసవ సమయాల్లో ప్రస్తుత వేసవి కాలంలో పెరుగుతున్న వడ దెబ్బ (సన్‌స్ట్రోక్) కేసుల నేపథ్యంలో ప్రజలందరూ 108



అంబులెన్స్ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ముత్తారం 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొంక సాగర్, పైలట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులున్నది ప్రజలకు సేవ చేయడానికే

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రజలు కట్టే పన్నులతో పనిచేస్తున్న అధికారులు ఉన్నది ప్రజలకు సేవ చేయడానికే తప్ప రాజకీయ నాయకుల కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు భయపడి పనిచేయడం కాదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. మండల కేంద్రంలో సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఎమ్మార్వో రామచందర్, ఎంపీడీవోల పనితీరుపై ఫిర్యాదులు చేయ గా పనితీరు మార్చుకొని ప్రజలకు సేవ చేయాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు పనిచేస్తే సామాన్య ప్రజల పనులు ఎలా అవుతాయని పని తీరు మార్చుకోవాలని సూచించారు. మరో మారు ప్రజల నుండి ప్రజా ప్రతినిధుల నుండి ఫిర్యాదులు అందితే ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రేమతో హెచ్చరించారు.

# వాన కాలంలో పంట మార్పిడిపై అవగాహన



**ప్రజాపక్షం/జమ్మికుంట :** వర్షాకాలంలో ఎలినీనో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉన్నందున పంట మార్పిడి చేసుకోవాలని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వేణుగోపాల్ రైతులకు సూచించారు. మంగళవారం శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో వానకాలం సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి ప్రత్యామ్నాయంగా పెసర, మినుపు, కంది, వేరుశనగ లాం టి లాభసాటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వరి కోసిన రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని పేర్కొన్నారు. పచ్చిరొా ట్ట ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి వెంకటేశ్, సీఈవో రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా రాజు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పట్టణానికి చెందిన చందా రాజును తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కా ర్యదర్శిగా మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని రాజుకు అందజేశారు. ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడే చందా రాజు గతంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పని చేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా చందా రాజు మట్లాడుతూ తన నియామకానికి సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాజు నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో నాణ్యత విభాగం డిజియంగా విధులు నిర్వహిస్తూ రామగుండం 2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్తున్న బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తు రామగుండం2 ఏరియాకు బదిలీపై వెళ్తున్న వి. సునీల్ ప్రసాద్‌లను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం 3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు మంగళవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫొంటింగ్, జి.శంకర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, ఉదయ్ భాస్కర్, బి.సుదర్శనం, సురేఖ, ఐలయ్య, రాజేశ్వరి, పాపయ్య, మేఘనతో పాటు ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి భారీ డ్రైవ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీలలో భారీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కతార్‌లోని ప్రతిష్టాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకం కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బి.ఎస్సీ లేదా జి.ఎన్.ఎమ్ నర్సింగ్ పూర్తి చేసి, కనీసం రెండు సంవత్సరాల నర్సింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన వారు రోజుకు 12 గంటలు, వారానికి 6 రోజులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు 1,14,000) వేతనంతో పాటు ఉచిత నివాసం, వైద్యం, రవాణా, వీసా, విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. 2025 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో నమోదు చేసుకున్న నర్సుల కు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, ఆసక్తి గల అభ్యర్థులు 9440052 081/9440051763/9440052592/ 9440049645 నంబర్లలో సంప్రదించాలని, తమ సి.విలను tomcom global @gmail.com కు పంపవలసిందిగా జిల్లా ఉపా ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమీకృత కూరగాయల మార్కెట్ పనులు పూర్తి చేయాలని బీజేపీ ధర్నా

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లిలో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ, కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్ ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం దురదృష్టకరమన్నారు.దీంతో పట్టణ ప్రధాన రహదారులపై కూరగాయల విక్రయాలు కొనసాగి ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు.మార్కెట్ ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని ఆరోపించారు.బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప్‌వేణుగోపాల్ మాట్లాడుతూ, మిగిలిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులు, వ్యాపారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీకృత మార్కెట్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. త్వరలో పనులు ప్రారంభించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.